ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
మంగళవారం 9 జూన్ 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం



ఇల్లంతకుంట జూన్ 8(ప్రజజ్యోతి) రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సోమ వారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర గందరగోళానికి దారితీసింది. సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ సభలో, సమస్యల పరిష్కారం కంటే అధికారుల నిర్లక్ష్యంపైనే చర్చ ఎక్కువగా జరగడంతో గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వివరణ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఏఈ సభకు హాజరుకా కపోవడం




## నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం

# పూర్తి చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -08 (ప్రజాజ్యోతి) నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు.నక్షలి సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ..

## హరీష్ రావు మాటలు

# అన్ని అబద్ధాలే..



రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు..
రైతన్నలకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..
ఇచ్చిన హామీలకు మేము కట్టుబడి ఉన్నాం..
వరి వేస్తే ఉరే అన్న మీరు రైతుల గురించి మాట్లాడుతున్నారా..
రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి
కేసీఆర్ కుటుంబం అబద్ధాల మాటల్లో దిట్టా..
నూటికి నూరు శాతం మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుంది..
రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి..
ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు

పెద్దపల్లి ప్రతినిధి జూన్ 8 ప్రజా జ్యోతి; పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశంలో

## 24 గంటల్లో నిందితులఅరెస్ట్, దొంగిలించినసొమ్ముస్వాధీనం



వేములవాడ,జూన్,8:ప్రజాజ్యోతి వేములవాడ పట్టణంలోని ఎస్.ఆర్ .ఆర్. పార్కింగ్ ప్రాంతంలో మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి, అపహరించిన బంగారు మంగళసూత్రంతో పాటు

## పిల్లలు లేని వృద్ధురాలి ఆస్తిపై కన్నేసిన బంధువులు

–న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 8 ప్రజా జ్యోతి; పట్టణంలోని బండారికుంట 19వ వార్డుకు చెందిన వృద్ధురాలు అవునూరి మధునమ్మ తన నివాస స్థలం, ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని

# నక్ష సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు
- వివిధ జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష
- హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూన్ -08 (ప్రజాజ్యోతి)** నక్ష (నేషనల్ జియో స్పాషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబీటెషన్స్) సర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. నక్షలి సర్వే పురోగతి తదితర అంశాలపై వివిధ జిల్లాల కలెక్టర్లతో సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ఆయా జిల్లాల కలెక్టర్లతో సీఎస్ మాట్లాడి.. సర్వే ఎక్కడి వరకు పూర్తి చేశారో ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కేంద్ర సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో నక్ష కింద దేశంలోని 150 అర్బన్ లోకల్ బాడీస్ ను ఎంపిక చేశారని వెల్లడించారు. రాష్ట్రంలోని 10 మున్సిపాలిటీలు ఎంపిక చేశారని తెలిపారు. జూలై నెలాఖారులోగా మొత్తం సర్వే ప్రక్రియ ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పకడ్బందీగా పూర్తి చేయిస్తాం**

వేములవాడ మున్సిపల్ పరిధిలో నక్ష కార్యక్రమం కింద ఐదు విలీన గ్రామాల్లో కలిపి మొత్తం 307 బ్లాక్స్ ఉన్నాయని, ఇప్పటివరకు 49 పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. 14, 984 ఇండ్లు ఉండగా, 6707 ఇండ్ల సర్వే పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రతి ఒక్క ఇంటి సరిహద్దులు, ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, ఇతర ఖాళీ స్థలాల విస్తీర్ణం వివరాలు పకడ్బందీగా పూర్తి చేయిస్తామని వివరించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ అఫ్ సర్వే శ్రీనివాస్, వేములవాడ మున్సిపల్ కమిషనర్ లోకేష్, టీపీఓ అన్సార్ తదితరులు ఉన్నారు.

## మోర్రపూర్ గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామ సభ నిర్వహణ



**ముస్తాబాద్, జూన్ 8( ప్రజా జ్యోతి ):** మోర్రపూర్ గ్రామంలో సోమవారం రోజున ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. గ్రామ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, విద్య, వ్యవసాయం, ఆరోగ్యం తదితర అంశాలపై అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి, వారి సమస్యలు, సూచనలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్వో ఫారుక్ , ఎంపీడీవో , లచ్చాలు ఎంఈవో రాజిరెడ్డి , మండల వ్యవసాయ శాఖ అధికారి , అనూష ఆరోగ్య శాఖ భూక్య ప్రియాంక , పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మన్ , గ్రామ సర్పంచ్ భూక్యా రాజు నాయక్ , ఉపసర్పంచ్ బాధవత్ రవికుమార్ , వార్డు సభ్యులు బాధవత్ నర్సింహా , భూక్య నరహరి , భూక్య నవీన్ నాయక్ , స్కూల్ చైర్మన్ భూక్య అనిత , వీఓఏ భూక్య రాజమణి , గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించి, ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులు హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భూ కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

**- విచారణ జరపాలని పాలనాధికారి ఆదేశం**



**తిమ్మాపూర్ జూన్ 8 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో గత 45 సంవత్సరాల క్రితం గ్రామస్తులందరూ చందా వేసుకుని వైద్య సదుపాయం నిమిత్తం కొనుగోలు చేసుకున్న భూమి డీఎంహెచ్‌వో పేరు మీద రిజిస్ట్రేషన్ కాబడిన,సర్వే నంబర్ 6 లో ఎకరం భూమిని కొందరు కబ్జా చేస్తున్నారు. దీనిపై గతంలో తహసీల్దార్ కార్యాలయంలో సర్పంచ్ పొన్నం సునీత అనిల్‌గౌడ్ తోపాటు పంచాయతీ పాలకవర్గం ఫిర్యాదు చేసింది. సర్వే చేసిన అధికారులు కబ్జాను తొలగించడం లేదు. హద్దులు ఏర్పాటు చేయడం లేదు. దీంతో తాజాగా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లారు. 3 గుంటల స్థలం కబ్జా అయినట్లు రెవెన్యూ అధికారులు నిర్ధారించారని, దీని విలువ రూ.50 లక్షలకుపైగానేఉంటుందని తెలిపారు. భూమిని అన్యాక్రాంతము చేసిన వ్యక్తి నుండి తిరిగి గ్రామస్తులకు అప్పగించి హద్దులు ఏర్పాటు చేయించాలని సర్పంచ్ సునీతఅనిల్‌గౌడ్‌తోపాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు కోరారు. విచారణకు కలెక్టర్ ఆదేశంగ్రామస్తుల సమస్యను తెలుసుకున్న కలెక్టర్ వెంటనే విచారణ చేపట్టాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. నిజ నిర్ధారణ చేసి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలి. అల్లాడి రమేష్.



**వేములవాడ,జూన్,8:ప్రజాజ్యోతివేములవాడ** నియోజకవర్గం చందుర్తి మండలం రామన్నపేట, తిమ్మాపూర్ గ్రామాల్లో వర్షానికి తడిసిన వరి ధాన్యం ను ప్రభుత్వం వెంటనే వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి కొనుగోలు మాజీ సెస్ డైరెక్టర్ బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు ప్రభుత్వం ఎలాంటి తరుగు తీయ్య కుండా కొనుగోలు చేయాలని రైతులకు న్యాయం చేయాలని ప్రభుత్వమును బీజేపీపార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాము. రైతు లు పంట పండించ దానికి 4మాసాలు అయితే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో అమ్మదానికి 60రోజులు అయినప్పటికీ కొనుగోలు చేయడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం క్వింటాలు కు 5 నిగ్ర లు తరుగు తీసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వం 6నిగ్ర లు తరుగు తీసుకొం టున్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు న్యాయం చేయాలని బీజేపీ పార్టీ పక్షాన ప్రభుత్వ న్నీ డిమాండ్ చేస్తున్నాము

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామ సభ నిర్వహణ



**ముస్తాబాద్, జూన్ 8 ( ప్రజా జ్యోతి ):**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం రోజున గ్రామ సభను నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి సంబంధించిన వివిధ అంశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మౌలిక వసతుల అభివృద్ధి కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిగురు నరేష్ , ఎంపీడీవో లచ్చాలు , ఎమ్మార్వో ఫారుక్ సార్, మండల ఎంఈఓ రాజిరెడ్డి , వ్యవసాయ అధికారి అనూష , ఎంపీఓ అబ్దుల్ వాజిద్ , ఏఈలు ఎండి అజారుద్దీన్, భరత్, ప్రశాంత్ తదితర అధికారులు పాల్గొన్నారు .అలాగే గ్రామంలోని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మహిళలు, సీఏలు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేశారు. కార్యక్రమానికి హాజరై తమ సూచనలు, సలహాలు అందించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. గ్రామాభివృద్ధికి అందరి సహకారం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తున్నాము.

## డాగ్ స్క్వాడ్ ఆధ్వర్యంలో తనికీలు

**చొప్పదండి, జూన్ 8( ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలో బేకరీలు, పాన్ షాప్ లు ,లాడ్జ్, బస్ స్టాండ్ కొరియర్ పాయింట్, పాఠశాలలు, వసతి గృహాల పరిసరాలలో ఎస్ఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. మాదకద్రవ్యాల నియంత్రణ సిబ్బంది, పోలీసు సిబ్బంది, డాగ్‌స్క్వాడ్ కలిసి మదకద్రవ్యాల నియంత్రణ కొరకు విస్తృత తనిఖిలు చేపట్టారు. యువత మాదకద్రవ్యాలకు బానిసలు కావద్దని,ఎవరు కుడా మాదకద్రవ్యాలను ప్రోత్సాహిస్తు అమ్మినా లేదా సరఫరా చేసిన లేదా వినియోగించినా చట్టప్రకారం చర్యలు తప్పవని ఎస్ ఐ హెచ్చరించారు.

# వేములవాడలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' వార్డు సభలు పాల్గొన్నచైర్మన్,పుల్కాంరాజు

- 5,6,7,8,9,10,20 వార్డుల్లో పట్టణ ప్రగతి సభలు ఘనంగా నిర్వహించారు
- వేములవాడ పట్టణ అభివృద్ధి ప్రభుత్వ విప్, శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రధాన లక్ష్యం: చైర్మన్ పుల్కం రాజు



**వేములవాడ,జూన్,8:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణం లో సోమవారం రోజున చైర్మన్ ఆధ్వర్యంలో లిప్రజాపాలన ప్రగతి ప్రణాళికలిలో భాగముగా పట్టణ ప్రగతి కొరకు సభలు జరిగాయి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరల పంపిణీఅన్ని శాఖల సమన్వయంతో ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడమే ? 'ప్రజా పాలన' లక్ష్యం: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజుప్రజా సమస్యల పరిష్కారం, సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజల ఆరోగ్యం, వార్డుల సమగ్ర ప్రగతి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' కార్యక్రమం వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో ఉత్సాహంగా సాగింది. ఇందులో భాగంగా వేములవాడ మున్సిపల్ పరిధిలోని 5,7,8,10,20 వ వార్డుల్లో సోమవారం వార్డు సభలకు ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వార్డు సభల్లో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ముంగిటకే పాలనను అందించాలనే సత్సంకల్పంతో ఈ ప్రగతి ప్రణాళికను రూపొందించిందని పేర్కొన్నారు. వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో పట్టణంలో ప్రతి ఒక్కరూ తమ ఇళ్లతో పాటు ఇంటి పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని పిలుపునిచ్చారు. సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వార్డు ప్రజలకు సుదీర్ఘమైన అవగాహన కల్పించారు. దోమల నివారణకు, అంటువ్యాధులు వ్యాపించకుండా ఉండటానికి ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఆడపడుచుకు ఇందిరమ్మ చీరలను ఇదే కార్యక్రమంలో పంపిణీ చేయడం జరుగుతుందని చైర్మన్ తెలిపారు. ?పట్టణ పరిశుభ్రతలో ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరుతూ... ఇండ్ల నుంచి వచ్చే చెత్తను ఇష్టానుసారంగా రోడ్లపై, ఖాళీ స్థలాలలో, మురికి కాలువలలో వేయవద్దని చైర్మన్ తెలిపారు. ఇళ్లలోనే తడి చెత్తను, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి, ప్రతిరోజూ ఉదయం వచ్చే మున్సిపల్ స్వచ్ఛ ఆటోలకే అందించాలని విజ్ఞప్తి చేశారు. వార్డులను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ యంత్రాంగం ఆధ్వర్యంలో త్వరలోనే ప్రత్యేక సానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని, డ్రైనేజీల క్లీనింగ్, బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ వంటి చర్యలను మరింత ఉధృతం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే, పర్యావరణ పరిరక్షణ, నీటి సంరక్షణపై మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ తమ గృహాల ఆవరణలో ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతల వల్ల భూగర్భ జలాలు గణనీయంగా పెరిగి, భవిష్యత్తులో వేసవి కాలంలో కూడా నీటి కొరత రాకుండా ఉంటుందని, పరోక్షంగా సకాలంలో వర్షాలు కురవడానికి ఇవి ఎంతో దోహదపడతాయని వివరించారు?వార్డుల అభివృద్ధిపై స్థానికులకు పూర్తి భరోసా ఇస్తూ... వార్డు ప్రజలకు ఎలాంటి మౌలిక వసతుల సమస్యలు ఉన్నా, తాగునీరు, డ్రైనేజీ, వీధి దీపాల వంటి ఇబ్బందులు ఎదురైనా తక్షణమే కౌన్సిలర్ల దృష్టికి, అధికారుల దృష్టికి లేదా తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ సమావేశాల్లో వేములవాడ డీఎస్పీ శ్రీనివాసులు, స్థానిక కౌన్సిలర్లు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్, పోలీస్ సిబ్బంది పాల్గొని శాంతిభద్రతలు, వార్డు ప్రణాళికలపై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, మున్సిపల్ క్షేత్రస్థాయి సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలతో పాటు ఆయా వార్డుల మహిళలు, యువకులు, నాయకులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని సభలను విజయవంతం చేశారు.



## అధికారుల తీరుపై గ్రామస్తుల ఆగ్రహం



**ఇల్లంతకుంట జూన్ 8(ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో నిర్వహించిన గ్రామసభ తీవ్ర గందరగోళానికి దారితీసింది. సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ఈ సభలో, సమస్యల పరిష్కారం కంటే అధికారుల నిర్లక్ష్యంపైనే చర్చ ఎక్కువగా జరగడంతో గ్రామస్తులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.ముఖ్యంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై వివరణ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఏఈ సభకు హాజరుకాకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం బాధ్యతాయుతమైన అధికారి అందుబాటులో లేకపోవడంపై గ్రామస్తులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇదే సమయంలో, ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'ఇందిరమ్మ ఇండ్ల' పథకంపై గ్రామస్తులు ఆశతో ఎంపీడీఓను వివరాలు కోరగా, ఆమె సమాధానం దాటవేయడం పరిస్థితిని మరింత వేడెక్కించింది. ఈ సభ ఇండ్లకు సంబంధించినది కాదంటూ ఎంపీడీఓ శశికళ తేల్చి చెప్పడంతో, తమకు న్యాయం జరుగుతుందని ఎన్నో ఆశలతో సభకు వచ్చిన నిరుపేదలు, లబ్ధిదారులు నిరాశతో వెనుదిరిగారు.సభలో చోటుచేసుకున్న ఈ పరిణామాల పట్ల వార్డు సభ్యుడు మల్యాల రాజశేఖర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారుల బాధ్యతారాహిత్యం వల్లే ప్రభుత్వ లక్ష్యాలు ప్రజలకు చేరడం లేదని విమర్శించారు. సర్పంచ్, ఎంపీడీఓ, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు గ్రామస్తులు హాజరైన ఈ సభ, ఆశించిన ఫలితాలను ఇవ్వకుండానే ముగిసింది.

## ముగిసిన వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం



**ఇల్లంతకుంట జూన్ 8(ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లి ఆవరణలో నిర్వహిస్తున్న వాలీబాల్ వేసవి శిక్షణ శిబిరం సోమవారం ముగిసింది. జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఏప్రిల్ 28న ప్రారంభమై మే 7వ తేదీన ముగిసింది. వ్యాయామ ఉపాధ్యాయుడు సాన బాబు నిర్వహించిన 70 మంది బాలబ ాలికలు ఉదయం సాయంత్రం వేళలలో వాలీబాల్ శిక్షణలో పాల్గొన్నారు. శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థులందరికీ గ్రామస్తులు సీనియర్ క్రీడాకారులు దాతల సహాయంతో ప్రతిరోజు విద్యార్థులకు స్నాక్స్, టీషర్ట్స్ తో పాటు బాల్స్ అందించిన దాతలందరికీ కృతజ్ఞతలు తెలిపారు, ఇట్టి ముగింపు కార్యక్రమంలో ఈతరం యువజన సంఘం ప్రధాన కార్యదర్శి పిల్లి వేణు,స్పోర్ట్స్ ఇంచార్జ్ కేశవేణి శ్రీనివాస్, మాజీ అధ్యక్ష కార్యదర్శులు గోవికారి నరేష్ ఎంద్ర సాయి గణేష్, సీనియర్ క్రీడాకారులు, బట్టు శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

### బడిబాటతో విద్యా వెలుగులు ప్రతి చిన్నారి పాఠశాలకు చేరాలనే లక్ష్యంతో అవగాహన కార్యక్రమం

**కొనరావుపేట, జూన్.8(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్, అన్నారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గంతో కలిసి ప్రధానోపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ ప్రభుత్వ పాఠశాల పనితీరును విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో. మార్కెట్ కమిటీ డైరెక్టర్ నాయిని ప్రభాకర్ రెడ్డి, వార్డు సభ్యులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హరీష్ రావు మాటలు అన్ని అబద్ధాలే..

**రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత మీకు లేదు..**
**రైతన్నలకు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది..**
**ఇచ్చిన హామీలకు మేము కట్టుబడి ఉన్నాం..**
**వరి వేస్తే ఊరే అన్న మీరు రైతుల గురించి మాట్లాడుతున్నారా..**
**రైతు పక్షపాతి రేవంత్ రెడ్డి**
**కేసీఆర్ కుటుంబం అబద్ధాల మాటల్లో దిట్టా..**
**నూటికి నూరు శాతం మళ్ళీ కాంగ్రెస్ పార్టీయే అధికారంలోకి వస్తుంది.. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి..**
**ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు**



**పెద్దపల్లి ప్రతినిధి జూన్ 8 ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని నందన గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించిన గౌరవ ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు మీడియా సమావేశంలో ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు మాట్లాడుతూసీనియర్ శాసనసభ్యుడిగా ఉన్న హరీష్ రావు మాట్లాడే మాటలన్నీ అబద్ధాలే అని నిన్న ఆదివారం రోజున పెద్దపల్లి నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన సమావేశంలో సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు మాటలను ప్రభుత్వ విప్ విజయరమణ రావు గారు తీవ్రంగా ఖండించారు. అబద్ధాలను పదే పది చెప్పి నిజం చేసే దిశగా హరీష్ రావు వ్యవహరిస్తున్నారని వారి కల్లబొల్లి మాటలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక బిఆర్ఎస్ నాయకులు ప్రెస్టేషన్ ఫీల్ అవుతున్నారని గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రుణమాఫీ చేయకుండా రైతన్నలను బ్యాంకులో డిఫాల్టర్లుగా మిగిల్చారని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతన్నలకు వరంగల్ డిక్లరేషన్ ద్వారా ఇచ్చిన హామీ మేరకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసి రైతన్నలకు అండగా నిలబడ్డామని గుర్తు చేశారు. గతంలో రైతులకు వరి వేస్తే ఊరే అన్న బిఆర్ఎస్ పార్టీ వారు రైతు సంక్షేమం గురించి మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని అన్నారు. ఈ యాసంగి సీజన్లో కేంద్ర ప్రభుత్వం 51 లక్షల టన్నుల కొనుగోలుకు అనుమతులు ఇస్తే మా ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు 70 లక్షల మెట్రిక్ టన్నుల పైచిలుకు ధాన్యాన్ని కొనుగోలు చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. ఈ సీజన్లో రాష్ట్రంలో మొక్కజొన్న పంట అధికంగా పండినప్పటికీ కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేసేందుకు అనుమతులు ఇవ్వకపోయినా తమ ప్రభుత్వం సుమారు 3500 కోట్ల బడ్జెట్ కేటాయించి మక్కలను కొనుగోలు చేశామని ఆ డబ్బులు కూడా రైతుల ఖాతాల్లో జమ చేశామని ఇవన్నీ హరీష్ రావు గారికి కనబడటం లేదా అని విమర్శించారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు గారు ఇక నైనా అబద్దాల మాటలు మానుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రైతు పక్షపాతి అని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వెన్నుదన్నుగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ లాగ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేయదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతు పండించిన పంటలో గింజ కటింగ్ లేకుండా కొనుగోలు చేస్తున్నామని అలాగే కొనుగోలు చేసిన ధాన్యానికి రెండు రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమ చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయంలో రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటలో క్వింటాలుకు పది కిలోల వరకు కోతలు విధించి వారి నడ్డి విరిచారని గుర్తు చేశారు. హరీష్ రావు గారు ధాన్యం ఇంకా కొనుగోలు కేంద్రాల్లోనే ఉందని అంటుంటే విడ్డూరంగా ఉందని అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎ ఒక్క మంత్రి కూడా కొనుగోలు కేంద్రాలను సందర్శించడం లేదని మాట్లాడుతుంటే హాస్యాస్పదంగా ఉందని గత కొన్ని రోజుల క్రితమే పెద్దపల్లి నియోజకవర్గంలోని పెద్దకలవల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, జిల్లా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు గారు, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మరియు మేము అందరూ కలిసి సందర్శించడం జరిగిందని కొనుగోళ్ల గురించి సమీక్షా సమావేశం కూడా నిర్వహించడం జరిగిందని ఇవన్నీ బిఆర్ఎస్ నాయకుల కళ్ళకు కనబడడం లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ గారు తానే ఇంజనీర్ గా, హరీష్ రావు అసిస్టెంట్ ఇంజనీర్ గా వ్యవహరించి లక్ష కోట్ల ప్రజా ధనాన్ని వృథా చేసి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే అది చివరికి కూలేశ్వరం అయిందని విమర్శించారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో కట్టిన ఎల్లంపల్లి ప్రాజెక్టు గానీ జూరాల ప్రాజెక్టు గానీ కడెం ప్రాజెక్టు గానీ మరియు ఇతర ప్రాజెక్టులు ఇప్పటి వరకు చెక్కు చెదరకుండా ఉన్నాయని ఇవి చాలావ కాంగ్రెస్ పార్టీ నిబద్దత గురించి అని అన్నారు. ఇకనైనా కేసీఆర్ మరియు వారి కుటుంబ సభ్యులు అబద్దాల మాటలు మానుకొని అవసరమైతే హుందాగా ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని సూచనలు చేశారు. ఈ మీడియా సమావేశంలో మున్సిపల్ చైర్మన్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరెక్టర్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ

**ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి కార్యాచరణ**




**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 8 ప్రజా జ్యోతి;** గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలుపై అవగాహన కల్పించేందుకు నిమ్మనపల్లి గ్రామంలో సోమవారం "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" గ్రామసభను నిర్వహించారు. గ్రామ సర్పంచ్ వేల్పుల రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ గ్రామసభలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు, గ్రామస్థాయి సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులు ఎల్ నినో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. రైతులు వరి వంటి అధిక నీటి అవసరం ఉన్న పంటలకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని సూచించారు. రెవెన్యూ శాఖ అధికారులు సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించి, అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ అధికారులు రాబోయే వర్షాకాలంలో ఎదురయ్యే విద్యుత్ సంబంధిత సమస్యలను ముందుగానే గుర్తించి వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. మిషన్ భగీరథ అధికారులు గ్రామంలో తాగునీటి సరఫరా అంశాలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు గ్రామంలోని చెరువులు, కుంటలు, మత్తడులు, తూముల నిర్వహణ, మరమ్మతులు మరియు సంరక్షణపై చర్చించి అవసరమైన ప్రతిపాదనలను రూపొందించారు. అలాగే ఘన వ్యర్థ నిర్వహణ నియమావళి--2026పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాధులను నివారించేందుకు వ్యక్తిగత పరిశుభ్రత, పారిశుధ్యం, తాగునీటి భద్రతపై పాటించాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. ఈ గ్రామసభలో మిషన్ భగీరథ ఇంట్రా, గ్రిడ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, విద్యుత్ శాఖ సబ్ ఇంజనీర్, వ్యవసాయ శాఖ ఏఈఓ, ఇరిగేషన్ వర్క్ ఇన్స్పెక్టర్, పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఉప సర్పంచ్ అట్ల కుమార్, వార్డు సభ్యులు, వివిధ శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉచిత యోగ శిబిరం మొలంగూర్ గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో.

**శంకరపట్నం: జూన్ 8 (ప్రజా జ్యోతి)**కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో మొలంగూర్ గ్రామంలో సర్పంచ్ పూదరి రాజు ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత యోగ శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ శిబిరం రోజూ ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు జరుగుతుంది. కరీంనగర్ నుంచి వచ్చిన సర్టిఫైడ్ యోగా ట్రైనర్ శిక్షణ ఇస్తున్నారు. ప్రారంభ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ఆధునిక జీవనశైలితో వస్తున్న సుగర్, బీపీ, మానసిక ఒత్తిడి వంటి సమస్యలకు యోగానే మంచి పరిష్కారం. మందులు కొనలేని పేదలకు యోగా వరంలాంటిది. మొలంగూర్ గ్రామాన్ని ఆరోగ్యకరమైన గ్రామంగా తీర్చిద్దామ నే ఉద్దేశంతో ఈ శిబిరం పెట్టాం అని అన్నారు. ప్రతి ఇంటి నుంచి కనీసం ఒకరు రావాలి. మహిళలు, యువత, వృద్ధులు అందరికీ ప్రత్యేక ఆసనాలు నేర్పిస్తాం. 15 రోజుల పాటు ఈ శిబిరం కొనసాగుతుంది. అని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దండు రాజేష్ గ్రామస్తులు పాల్గొన్నారు



## శ్రీ చైతన్య సరస్వతి (శుభోదయ) ప్రైవేట్ పాఠశాలపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



తంగళ్ళపల్లి జూన్ 8(ప్రజా జ్యోతి) తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ చైతన్య సరస్వతి (శుభోదయ) ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల భద్రత,ఫీజుల వసూళ్లు మరియు విద్యా ప్రమాణాలకు సంబంధించిన పలు అక్రమాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. నర్సింహుల పల్లి గ్రామానికి చెందిన బొం గురపు జనార్ధన్ రెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమర్పించిన ఫిర్యాదులో పాఠశాల యాజమాన్యం విద్యార్థుల నుంచి అధిక ఫీజులు,నోట్‌బుక్స్,యూనిఫామ్స్ పేరుతో అధిక మొత్తాలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు. అలాగే కనీస అర్హతలు లేని ఉపాధ్యాయులతో బోధన నిర్వహించడం ,పాఠశాలకు సరైన ఆటస్థలం లేకపోవడం,విద్యార్థుల పట్ల అనుచితంగా ప్రవర్తించడం వంటి అంశాలను ఫిర్యాదులో ప్రస్తావించారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన బస్సులను సరైన అర్హతలు లేని డ్రైవర్లతో నడిపిస్తున్నారని,బస్సుల్లో సహాయక సిబ్బంది (క్లీనర్లు) లేకుండానే విద్యార్థులను తరలిస్తున్నారని ఆరోపించారు. నిర్ణీత సామర్థ్యానికి మించి విద్యార్థులను బస్సుల్లో తీసుకెళ్లడం వల్ల విద్యార్థుల ప్రాణ భద్రత ప్రమాదంలో పడుతోందని పేర్కొన్నారు. ఈ అక్రమాలపై ప్రశ్నించిన తల్లిదండ్రులను బెదిరింపులకు గురిచేస్తున్నారని,స్థానికంగా తనకు ఎవరూ ఏమీ చేయలేరని యాజమాన్యం వ్యవహరిస్తోందని ఫిర్యాదుదారు ఆరోపించారు కావున శ్రీ చైతన్య సరస్వతి (శుభోదయ) విద్యాసంస్థ మరియు దానికి చెందిన స్కూల్ బస్సులపై సంబంధిత శాఖల ద్వారా సమగ్ర విచారణ జరిపించి,అక్రమాలు నిర్ధారణ అయితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని,విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులకు న్యాయం చేయాలని జిల్లా కలెక్టర్‌ను బొంగురపు జనార్ధన్ రెడ్డి కోరారు.

## బ్రాహ్మణనిత్యాన్నసత్రంలోశ్రీకృష్ణ యజుర్వేదహవానం



వేములవాడ,జూన్,8:ప్రజాజ్యోతి వేములవాడ పట్టణంలోని శ్రీ రాజరాజేశ్వర బ్రాహ్మణ నిత్యాన్న సత్రం లో ఈనెల 10వ తేదీ నుంచి పద అరవ తేదీ వరకు శ్రీకృష్ణ యజుర్వేద పూర్వక పారాయణ సంపూర్ణ పూర్వక యజుర్వేద హవానం నిర్వహిస్తున్నట్లు గౌరవ అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ తెలిపారు బుధవారం రోజున యాగశాల ప్రవేశం కలశ ప్రతిష్ట దేవత ఆహ్వానం ఉదయము ఎనిమిది గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12:30 వరకు మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం 5:30 వరకు సాయంత్రం 6:30 నుండి రాత్రి 7:30 వరకు హహనం చేస్తారు ఇట్టి కార్యక్రమంలో వేద బ్రాహ్మణ పురోహితులు పాల్గొన్నారు

# పిల్లలు లేని వృద్ధురాలి ఆస్తిపై కన్నేసిన బంధువులు

### -న్యాయం చేయాలంటూ కలెక్టర్‌కు ఫిర్యాదు




పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 8 ప్రజా జ్యోతి: పట్టణంలోని బందారికుంట 19వ వార్డుకు చెందిన వృద్ధురాలు అవునూరి మధునమ్మ తన నివాస స్థలం, ఇంటిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపిస్తూ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసింది. పిల్లలు లేకపోవడంతో తన ఆస్తిపై బంధువులు కన్నేశారని, స్థానిక ప్రజాప్రతిని ధులు కూడా వారికి వత్తాసు పలుకుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.మధునమ్మ తెలిపిన వివరాల ప్రకారం, ఆమె భర్త అవునూరి నర్సయ్య 2021లో కరోనా వ్యాధితో మృతి చెందారు. తమకు సంతానం లేదని, భర్త మరణించిన తర్వాత హోటల్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. బందారికుంటలో ఉన్న ఇంటి స్థలం గతంలో తమ మామ అవునూరి రాజబోస్ పేరిట గ్రామ పంచాయతీ ఉర్దూ రికార్డుల్లో నమోదై ఉందని, అనంతరం కుటుంబ వారసత్వం ప్రకారం అవునూరి చంద్రయ్య పేరిట మున్సిపల్ రికార్డుల్లో నమోదు అయిందని తెలిపారు. చంద్రయ్య మరణానంతరం ఆయన భార్య మల్లమ్మ, కుమార్తె పద్మ కలిసి వారసత్వ హక్కుల పేరుతో అక్రవంగా భూమి దాన రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపి చారు. తాను నివసిస్తున్న ఇల్లు, పాత ఇంటి స్థలంతో కలిపి సుమారు ఆరు గుంటల భూమిని సలిగంటి పద్మ పేరిట రహస్యంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని మధునమ్మ పేర్కొన్నారు. ఈ విషయం గత ఏడాది జరిగినప్పటికీ తనకు తెలియకుండా గుట్టుచప్పుడు కాకుండా వ్యవహరించారని ఆరోపించారు. అదేవిధంగా, ఈ విషయాన్ని 19వ వార్డు కౌన్సిలర్ నల్లాల సురేష్ దృష్టికి తీసుకెళ్లినా తనకు న్యాయం చేయకుండా పద్మకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తన ఇంటి చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి కూడా సహకరిస్తున్నారని మధునమ్మ ఆరోపించారు. గతంలో ఈ వ్యవహారంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్పందించి తనకు న్యాయం చేశారని, అయినప్పటికీ ప్రస్తుతం తాను నివసిస్తున్న ఇంటిని కూడా అక్రమం గా రిజిస్ట్రేషన్ చేయించుకోవడంతో తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నానని ఆమె కన్నీటి పర్యంతమయ్యారు. ఈ నేపథ్యంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు మధునమ్మ తెలిపారు. ఫిర్యాదుపై కలెక్టర్ వెంటనే స్పందించి మున్సిపల్ శాఖ అధికారులకు విచారణకు ఆదేశించినట్లు ఆమె పేర్కొన్నారు. ఆస్తి వివాదంపై సమగ్ర విచారణ జరిపి తనకు న్యాయం చేయాలని మధునమ్మ జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఆమె వెంట బోసల్లె హనుమయ్య ఉన్నారు.

# వైభవంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లక్ష్మినగర్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం




కరీంనగర్కార్పొరేషన్,జూన్ 07 (ప్రజాజ్యోతి ):- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లక్ష్మినగర్ (క్లబ్ కోడ్ 128857)11వ ప్రమాణ స్వీకార మహోత్సవం ఆదివారం స్థానిక మైత్రి హోటల్‌లో అత్యంత వైభవంగా జరిగింది.?ఈ కార్యక్రమంలో క్లబ్ నూతన ప్రెసిడెంట్‌గా ఎల్ ఎన్ పెద్ది రఘునాథ్ ఎం జె ఎఫ్ సెక్రటరీగాఎల్ ఎన్ బొలుసాని లక్ష్మన్, ట్రెజరర్‌గాఎల్ ఎన్ రాచమళ్ళ శ్రీనివాస్, నూతన కార్యవర్గ సభ్యులతో డిస్ట్రిక్ట్ పాస్ట్ గవర్నర్ ఎల్ ఎన్ చిదుర సురేష్ పి ఎం జె ఎఫ్ లు ప్రమాణ స్వీకారం చేయించారు. లయన్స్ క్లబ్ ఆశయాలకు కట్టుబడి, సమాజ సేవలో ముందుండాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమానికి లయన్స్ క్లబ్ రీజియన్, డిస్ట్రిక్ట్ స్థాయి ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరై నూతన బాడీకి శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారిలో: ఎక్స్‌టెన్షన్ చైర్‌పర్సన్ ఎల్ ఎన్ అలగందుల మునీందర్ చార్టర్డ్ ప్రెసిడెంట్: కొంజార్ల నవీన్ కుమార్, రీజియన్ చైర్‌పర్సన్ బొంయినపల్లి సరళ పాస్ట్ జోన్ చైర్‌పర్సన్స్ తనుగుల అనిల్ కుమార్, కాముని తిరుమలేష్ గుప్తా ప్రతినిధులు గిల్ల వేణుగో పాల్ దిడిగె సంతోష్ లు ఉన్నారు లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ లక్ష్మినగర్ సభ్యులందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఈ 11వ ఇన్స్టలేషన్ సెరిమోనీని గ్రాండ్ సక్సెస్ చేసినందుకు నూతన కార్యవర్గం పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది.

# కరీంనగర్ నగరపాలక సంస్థలో 'ప్రజావాణి



కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 8(ప్రజా జ్యోతి ):- నగర ప్రజల సమస్యలు పరిష్కరించడంలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆవరణలోని కళాభారతి వేదికగా సోమవారం రోజు " ప్రజావాణీ" కార్యక్రమం జరిగింది. నగరపాలక సంస్థ అదనపు కమీషనర్ సువార్త, అసిస్టెంట్ కమీషనర్ రాజమనోహార్ నగరంలోని పలు డివిజన్లకు చెందిన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కి పలు సెక్షన్లకు సంబంధించి మొత్తం 19 దరఖాస్తులు రావడం జరిగింది. ఇందులో ఇంజనీరింగ్ 3,టౌన్ ప్లానింగ్ 9, రెవెన్యూ 1, పెన్షన్ 2, పారిశుధ్యం 4 చొప్పున రావడం జరిగింది. అనాథరైజ్డ్ భవన నిర్మాణాలు, రోడ్లు, మురుగు నీరు, పెన్షన్లు, హౌజ్ నెంబర్ తదితర సమస్యల పై దరఖాస్తులు రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి వేణు, వెటర్నరీ అధికారి దుర్గాప్రసాద్ రెడ్డి, సూపరింటెండెంట్ సునీల్, పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన..ప్రగతి ప్రణాళికలో ఘనంగా మూడో రోజు వార్డుల సభ

**- హాజరైన మేయర్ కొలగాని శ్రీనివాస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,**

కరీంనగర్ కార్పొరేషన్, జూన్ 8(ప్రజాజ్యోతి ):- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యచరణలో భాగంగా కరీంనగర్ నగరపాలక సంస్థ ఆద్వర్యంలో " ప్రత్యేక వార్డుల సభలు" జరిగాయి. సోమవారం మూడవ రోజు తీగలగుట్ట పల్లి, వల్లంపహాడ్, దుర్షెడ్, కిసాన్ నగర్, సుభాష్ నగర్, సాహితి నగర్, అంబేద్కర్ నగర్, ఖాన్ పుర, హుస్సెన్ పుర ప్రాంతాల పరిదిలోని 1 వ డివిజన్ నుండి 4 వ డివిజన్, 26 వ డివిజన్ నుండి 33 వ డివిజన్ వరకు, 53,54,55,65,66 కు సంబంధించిన ప్రజలతో నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో " "ప్రత్యేక " వార్డుల సభ ఘనంగా జరిగింది. నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సంబంధిత డివిజన్ల కార్పోరేటర్ల సమక్షంలో వార్డుల వారిగా ప్రజల సమస్యలు వాటి పరిష్కారం, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో నగరపాలక సంస్థ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, చేపట్టబోయే కార్యక్రమాలు, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్, సానిటేషన్ విభాగాల వారిగా చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ... అవగాహన పరిచారు. మానేరు డ్యాంలో నీటి మట్టం తగ్గుముఖం పట్టిన నేపథ్యంలో దినం తప్పి దినం నీటి సరఫరా, విలీన గ్రామాల డివిజన్లకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రస్తావించారు. విలీన గ్రామాల డివిజన్లకు మంచి నీటి సరఫరా సమస్య శాశ్వత పరిష్కారం కోసం అమృత్ పథకంలో మంచి నీటి పైపు లైన్లు, రిజర్వాయర్ల నిర్మాణం చేస్తున్నట్లు వివరించారు. సంబంధిత 15 డివిజన్ల అభివృద్ధికి యూఐడీఎఫ్ పథకంలో 12 కోట్ల రూపాయల నిధులతో కేటాయించి... త్వరలోనే పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో నగర వ్యాప్తంగా 66 డివిజన్ల లో ఒక్కొక్క డివిజన్లకు 10 లక్షల రూపాయల నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. జనరల్ ఫండ్ నుండి పలు అభివృద్ధి కార్యక్రమాలకు 4 కోట్లు నిధులు కేటాయించామని తెలిపారు. వర్షకాలం దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు చేపట్టామని తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా భవన నిర్మాణ అనుమతుల మంజూరు, మస్టర్ ప్లాన్ అమలు, లే అవుట్ల పరిశీలన, అక్రమ నిర్మాణాల నియంత్రణ, రోడ్ల విస్తరణకు అవసరమైన ప్రణాళికలు రూపొందించడం, ప్రజా సౌకర్యాల పరిరక్షణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు, భూగర్భ జలాలను పెంచేందుకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసోకోవాలన్నారు. పారిశుధ్య విభాగం ద్వారా వర్షకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులు, దోమల నివారణ చర్యలు, పరిసరాల పరిశు




భ్రత, వ్యర్థ పదార్థాల నిర్వాహణా, ఉత్పత్తి అయ్యే చెత్తను డ్రై వేస్ట్, వెట్ వేస్ట్, హజార్డర్ వేస్టు, ఎలక్ట్రికల్ వేస్ట్ 4 విభాగాలుగా సెగ్రిగేషన్ చేయాలని వివరించారు, ప్లాస్టిక్ నివారణ, డీఆర్ సీసీ, కంపోస్టు ల నిర్వహణ, తదితర విషయాల పై ప్రజలకు అవగాహన కల్పించారు. వార్డుల సభలో వార్డు అధికారుల వారిగా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి... ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్ ఫంక్షన్ హాల్ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... అర్బన్ చాలెంజ్ ఫండ్ స్కీంలో 840 కోట్లతో నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సంబంధించిన డిపిఆర్ ను రూపొందించినట్లు తెలిపారు. యూఐడీఎఫ్ పథకంలో నగర వ్యాప్తంగా అన్ని డివిజన్ల లలో అభివృద్ధి పనుల కోసం 50 కోట్ల నిధులను కేటాయించి టెండర్ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. 66 డివిజన్ల లో అభివృద్ధి పనులు చేపట్టి కరీంనగర్ నగరపాలక సంస్థ ను సుందర నగరంగా తీర్చిదిద్దుతామన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో ప్రజల దరఖాస్తులను అధికారులు పరిష్కరించాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లను నిరుపేదలకు త్వరగా మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకున్న వాటిని లాగిన్ రాగానే ఆన్ లైన్ ప్రక్రియ పూర్తి చేసి ప్రభుత్వానికి పంపించేలా అధికారుల్లె చర్యలు తీస్కోవాలన్నారు. వర్షకాలంలో సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకొని.. వర్షకాలం సీజన్ లో ప్రజలు పచ్చదనాన్ని పెంచాలన్నారు. పట్టణంలో మొదటి విడత 1500 గృహాలను మంజూరు చేయడం జరిగిందని... అవి వివిధ దశల్లో ఉన్నట్లు తెలిపారు. రెండో విడుదల 2 వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. వచ్చే వర్షకాలంలో ప్రజలు సీజనల్ వ్యాదుల పట్ల జాగ్రత్త వహించాలన్నారు. పరిసరాలను శు భ్రంగా ఉంచుకొని దోమల వ్యాప్తిని అరికట్టాలన్నారు. పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంటేనే... సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని తెలిపారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి... ప్లాస్టిక్ ను నివారించాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, సంబంధిత డివిజన్ల కార్పోరేటర్లు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## పెద్దకురుమపల్లి లో "బడిబాట"



చొప్పదండి, జూన్ 8 (ప్రజాజ్యోతి): చొప్పదండి మండలం పెద్దకుర్మపల్లి గ్రామం లో సోమవారం ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు యస్. రేవతి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వీధి,వీధిన తిరుగుతూ గ్రామస్తులను కలిసి ప్రభుత్వం విద్యార్థులకు కోసం బడిలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ముఖ్యంగా గత సంవత్సరం పాఠశాల గోడల మీద బొమ్మలతో పెయింట్ వేయించామని, తద్వారా విద్యా ర్థులు సులభంగా విద్యను అభ్యసించేందుకు వీలు కలిగిందని పేర్కొన్నారు. దాతల ద్వారా పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ అందించామని, ఈ పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో 20 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందగా, ఈ విద్యా సంవత్సరం 40 అడ్మిషన్లు జరిగే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. గ్రామ సర్పంచ్ , ఉప సర్పంచ్, ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎం.సుగుణ, ఉప సర్పంచ్ జలజ రాజేశం, గ్రామ కార్యదర్శి సల్మాన్ ఖాన్, పాఠశాల ఉపాధ్యాయురాలు యస్.పద్మ,అంగన్వాడీ టీచర్ టి. సుజాత, సిఆర్పి యు. వీరేశం, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచమ్మ ఆలయం నిర్మాణానికి మోక్షం



కొనరావుపేట, జూన్.8(ప్రజాజ్యోతి)కొనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఉన్న పురాతన గ్రామ దేవతలైన పోచమ్మ దేవాలయం నిర్మాణానికి ప్రశ్న చూడడానికి శృంగేరి శిష్యులైన వ్యాసోజుల గోపికృష్ణ శర్మ, వీరవంటి ఫణి శశాంక శర్మ, గ్రామానికి విచ్చేసి దేవాలయ సమీపంలో అమ్మవారి సమక్షంలో ప్రశ్న చూసి ఆలయ నిర్మాణానికి నిర్ణయం చేశారు. గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి ప్రముఖ దేవాలయమైన పోచమ్మ తల్లి ఆలయం నిర్మాణానికి తల్లి అనుగ్రహించడంతో గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కుంటెల్లి నాగరాజు, ఉపసర్పంచ్ సాయి కిరణ్ ,వార్డ్ సభ్యులు విజయ్, రమేష్, బాబు, ప్రనీత, జమున, జనవ్వ, మమత ,మరియు గ్రామ సభ్యులతో కలిసి ప్రజలు ఇట్టి పుణ్య కార్యక్రమంలో భాగస్వాములు అయినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గుడి నిర్మాణాన్ని గ్రామస్తులందరి సహకారంతో దాతల సహకారంతో నిర్మించడానికి ముందుంటానని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమానికి పిలుపునివ్వగానే భాగస్వాములైనటువంటి గ్రామపుర ప్రముఖులకు యువకులకు మహిళలకు పోచమ్మ తల్లి భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పోలీసుల ఆకస్మిక తనిఖీ

(ప్రజా జ్యోతి, కోరుట్ల ,జూన్ 8)

సోమవారం కోరుట్ల బస్టాండ్ లో పోలీసులు డాగ్ స్క్వాడ్ తో సెర్చ్ చేసారు .జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు, బస్టాండు ఇతర ఇంపార్టెంట్ రద్ది గా ఉండే ఏరియాలో మరియు మార్కెట్ ఏరియాలలో అనుమానిత వ్యక్తులను మరియు మాదకద్రవ్యాలు (గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలు) ఎవరైనా సేకరిస్తున్నారా తరలిస్తున్నారా అని ముఖ్యమైన ప్రదేశాలలో , జగిత్యాల పోలీస్ హెడ్ క్వార్టర్ నుంచి ప్రత్యేకంగా తీసుకొచ్చిన డాగ్ స్క్వాడ్ ద్వారా తనకి నిర్వహించడం జరిగింది, ప్రజలంతా కూడా అనుమానిత వ్యక్తుల గురించి మరియు మత్తు పదార్థాల రవాణా సమాచారం తెలిసినచో సంబంధితలి పోలీసువారికి తెలియజేయాలని ఎస్పై చిరంజీవి తెలిపారు.



# డి ఎం అండ్ హెచ్ ఓ గా డాక్టర్ శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ



కరీంనగర్ బ్యూరో,జూన్ 8( ప్రజాజ్యోతి ) కరీంనగర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిగా నూతనంగా బదిలీపై వచ్చిన డాక్టర్ శ్రీరామ్ సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.డాక్టర్ శ్రీరామ్ గతంలో మెదక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిగా విధులు నిర్వహిస్తూ ప్రజారోగ్య రంగంలో విశేష సేవలు అందించారు. అలాగే ఉమ్మడి వరంగల్ జిల్లా, మహబూబాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి జిల్లాల్లో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉంది. ఆరోగ్య కార్యక్రమాల అమలు, పరిపాలనా నిర్వహణలో ఆయనకు విస్తృత అనుభవం ఉన్నట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, సిబ్బంది, వివిధ విభాగాల ప్రతినిధులు డాక్టర్ శ్రీరామ్‌కు ఘన స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం డాక్టర్ శ్రీరామ్ మాట్లాడుతూ, జిల్లా ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఇప్పటివరకు కరీంనగర్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారిగా సేవలందించిన డాక్టర్ వెంకటరమణ వరంగల్ క్షయ వ్యాధి (టీబీ) ఆసుపత్రికి బదిలీ కావడంతో, ఆయన స్థానంలో డాక్టర్ శ్రీరామ్ బాధ్యతలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖకు చెందిన అధికారులు, వైద్యాధికారులు, సూపర్‌వైజరీ సిబ్బంది, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లా లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి ; కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి డి, ఈ, ఓ కి వినతి పత్రం అందజేత ;



కొత్తపల్లి కరీంనగర్ రూరల్ , జూన్ 8,( ప్రజా జ్యోతి ) కరీంనగర్ జిల్లా లో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న విద్యా సంస్థలపై తక్షణమే విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని-స్వాదీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా-స్వాదీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని పలు ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా ఈ టెక్నో, జెన్ నెక్స్ , ఒలంపియాడ్, ఇంటర్నేషనల్ పేరుతో విద్యాసంస్థలను నడిపిస్తూ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులను మోసగిస్తూ అత్యధిక ఫీజులు దండుకుంటున్నారని తక్షణమే ఇటువంటి పేర్లు గల పాఠశాలలను రద్దు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యాశాఖ దీని మీద ప్రత్యేక శ్రద్ధ వహించి తనిఖీ నిర్వహించి అనుమతి లేని పాఠశాలలను తక్షణమే రద్దుచేసి విద్యార్థిని విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు గడప కొటేష్ కుమార్ రాకేష్ ,మహేష్ తదితరులు ఉన్నారు.

# 24 గంటల్లో నిందితులఅరెస్ట్, దొంగిలించినసొమ్ముస్వాధీనం



**వేములవాడ,జూన్,8:ప్రజాజ్యోతి** వేములవాడ పట్టణంలోని ఎస్.ఆర్.ఆర్. పార్కింగ్ ప్రాంతంలో మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లిన ఇద్దరు నిందితులను వేములవాడ టౌన్ పోలీసులు గంటల వ్యవధిలోనే అరెస్ట్ చేసి, అపహరించిన బంగారు మంగళసూత్రంతో పాటు నేరానికి ఉపయోగించిన ద్విచక్ర వాహ నాన్ని స్వాధీనం చేసుకున్నారు.08-06-2026 తేదీన న్యాల్కల్ గ్రామానికి చెందిన శ్రీమతి మాముళ్ల నవనీత తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ రాజరాజేశ్వర స్వామి దర్శనం కోసం వేములవాడకు వచ్చారు. ఎస్.ఆర్.ఆర్. పార్కింగ్ ప్రాంతంలో కుటుంబ సభ్యులతో కలిసి నిద్రిస్తున్న సమయంలో తెల్లవారుజాము న 04:00 గంటల నుండి 04:30 గంటల మధ్య ఇద్దరు వ్యక్తులు ు ఆమె మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కునేందుకు ప్రయ త్నించారు. బాధితురాలు ప్రతిఘటించగా, నిందితులు ఆమె మెడను పట్టుకొని నోటిని చేతులతో మూసివేసి ఊపిరి ఆడకుండా చేసి, మంగళసూత్రాన్ని బలవంతంగా లాక్కొని ద్విచక్ర వాహనంపై పరారయ్యారు. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు వేము లవాడ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించబడింది.దర్యాప్తు సందర్భంగా వేములవాడ టౌన్ పోలీస్ స్టేషన్ సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు. ఇద్దరు అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా, వారు నేరాన్ని అంగీకరించారు.

**అరెస్టు చేయబడిన నిందితులు:**

1. అకమ్మ అశోక్, వయస్సు 29 సంవత్సరాలు, పెద్దగుండవెల్లి గ్రామం, దుబ్బాక మండలం, సిద్ధిపేట జిల్లా.
2. పంజా చందు, వయస్సు 31 సంవత్సరాలు, పెద్దగుండవెల్లి గ్రామం, దుబ్బాక మండలం, సిద్ధిపేట జిల్లా.

విచారణలో నిందితులు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో ఆస్తి సంబంధిత నేరాలకు పాల్పడుతున్నట్లు వెల్లడైంది. నేరానికి ముందు సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పార్క్ చేసిన హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్‌ను దొంగిలించి, అదే వాహనంపై వేములవాడకు వచ్చి ఈ చోరీ-లాక్కెళ్లే నేరానికి పాల్పడినట్లు తేలింది.

నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న ఆస్తి:

లి సుమారు 20.120 గ్రాముల బంగారు మంగళసూత్రం.

లి హీరో హోండా స్ప్లెండర్ ప్లస్ మోటార్ సైకిల్ (ఏ పి 28 బీపీ 3153).నిందితులను అరెస్ట్ చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరచడం జరుగుతుంది.ఈ కేసును అత్యంత వేగంగా ఛేదించి, నిందితులను అరెస్ట్ చేసి, చోరీకి గురైన ఆస్తిని స్వాధీనం చేసుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ రాంమోహన్, పీసీలు గోపాల్, పంతులు, బ్లూ కోల్ట్ పీసీ సంపత్ లను ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, వేములవాడ టౌన్ అభినందించి, వారి సేవలను ప్రశంసించారు .వేములవాడకు వచ్చే భక్తులు తమ విలువైన నగలు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరుతున్నాము.

# వైద్యుల భద్రత కోసం ఐ ఎం ఏ కరీంనగర్ యాక్షన్ కమిటీ ఏర్పాటు




కరీంనగర్ టౌన్,జూన్ 8( ప్రజాజ్యోతి ) వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, రోగులు మరియు ఆసుపత్రి ప్రాంగణాల భద్రతను మరింత బలోపేతం చేయడానికి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కరీంనగర్ యాక్షన్ కమిటీ ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. రాష్ట్ర అధ్యక్షులు డా. పి. కిషన్ మార్గదర్శకత్వంలో ఈ ప్రక్రియను ప్రారంభించినట్లు కరీంనగర్ ఐ ఎం ఏ ప్రకటించింది.ఈ సందర్భంగా ఐ ఎం ఏ కరీంనగర్ అధ్యక్షురాలు డా. ఆకుల శైలజ, గౌరవ కార్యదర్శి డా. ఎన్. మహేష్ బాబు నేతృత్వంలోని ప్రతినిధి బృందం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను కలిసి వైద్య వర్గాలు--పోలీస్ శాఖల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు .సోమవారం స్థానిక నగరంలోని ఐ ఎం ఏ హాల్లో ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఐ ఎం ఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. పి. కిషన్, మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా. బి.ఎన్. రావు, తానా రాష్ట్ర అధ్యక్షులు డా. కె. అరుణ్, కరీంనగర్ అధ్యక్షులు డా. ఎ. నరేష్, ఐ ఎం ఏ కరీంనగర్ కోశాధికారి డా. వి. నీలిమ పాల్గొన్నారు.ప్రతిపాదిత యాక్షన్ కమిటీ ఐ ఎం ఏ క్రియాశీల సభ్యులతో ఏర్పాటవుతుందని, ఆసుపత్రుల్లో హింసాత్మక ఘటనలు, శాంతిభద్రతల సమస్యలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు పోలీస్ అధికారులతో సమన్వయం చేస్తూ పనిచేస్తుందని నాయకులు తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యాలు, పోలీస్ శాఖ మధ్య సమాచార మార్పిడికి కూడా ఈ కమిటీ దోహదపడ నుంది .అత్యవసర పరిస్థితులు, మెడికో-లీగల్ అంశాల్లో వేగవంతమైన స్పందన కోసం పోలీస్ శాఖతో క్రమం తప్పకుండా సమన్వయ సమావేశాలు నిర్వహించాలని, ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో నోడల్ అధికారులను నియమించాలని ఐ ఎం ఏ కరీంనగర్ కోరింది.దేశవ్యాప్తంగా వైద్యులు, ఆరోగ్య సిబ్బందిపై పెరుగుతున్న హింసాత్మక ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని, ఆరోగ్య సేవల భద్రత కోసం పోలీస్ శాఖతో సమన్వయం అత్యవసరమని ఐ ఎం ఏ నాయకులు పేర్కొన్నారు.ఇటీవల ఐ ఎం ఏ తెలంగాణ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డా. బి.ఎన్. రావుపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు.వైద్యులపై హింసాత్మక చర్యలు సమాజానికి ఏవ మాత్రం ఆమోదయోగ్యం కాదని, దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని, పోలీస్ శాఖను కోరారు.అదేవిధంగా ప్రైవేట్ ఫోర్స్ లేదా ప్రైవేట్ భద్రతా బలగాల ఏర్పాటును ఐ ఎం ఏ ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించదని స్పష్టం చేశారు.అన్ని సమస్యలను చట్టబద్ధమైన మార్గాల్లో, పోలీస్ శాఖ సహకారంతో, శాంతియుత పద్ధతుల్లోనే పరిష్కరించాలని పేర్కొన్నారు.ప్రజారోగ్య పరిరక్షణలో తన బాధ్యతలను నిర్వర్తిస్తూ, అన్ని వర్గాలతో సత్సంబంధాలు కొనసాగించేందుకు ఐ ఎం ఏ కరీంనగర్ కట్టుబడి ఉందని తెలిపారు.

# ఎల్‌పీజీ ధరల పెంపుపై కాంగ్రెస్ భారీ నిరసన

## – ఇందిరా చౌక్‌లో కాంగ్రెస్ వంటా వార్పు

## – బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు



కరీంనగర్ బ్యూరో, జూన్ 8 (ప్రజాజ్యోతి ) కేంద్రంలోని ఎన్‌డీఏ నేతృత్వ బీజేపీ ప్రభుత్వం పెంచిన ఎల్‌పీజీ గ్యాస్ ధరలకు నిరసనగా నేడు కరీంనగర్‌లోని ఇందిరా చౌక్ వద్ద జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన, వంటా వార్పు కార్యక్రమం చేపట్టారు. ఖాళీ సిలిండర్లతో, బీజేపీ వ్యతిరేక నినాదాల ప్లకార్డులతో రోడ్డుపై కట్టెల పొయ్యి మీద వంట చేస్తూ కాంగ్రెస్ నేతలు వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ మాట్లాడారు: గత నెల రోజులుగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశంలో ఉన్న పేద మధ్యతరగతి ప్రజలంపైన రక్షకట్టినట్లుగా విపరీతమైన ధరలను పెంచుతూ పరిస్థితులను మనం చూస్తున్నాము.. పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు నిన్న ఎల్పిజి గ్యాస్ ధర ఒకేసారి 29 రూపాయలు పెంచి పేద ప్రజలపై భారం మోపుతున్న నరేంద్ర మోడీ సర్కారుకు వ్యతిరేకంగా పోరాడాలని తెలిపారు. ఇంధన ధరలు పెంచి వాటి ప్రభావం నిత్యవసరాలు పై పడటంతో పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బి జె పి కి చెందిన ఎనిమిది మంది ఎంపీలు ధరల పై తమ నోరు విప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీని గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాటం చేస్తామన్నారు . కేంద్రం వెంటనే ధరలు తగ్గించి పాత సబ్సిడీని పునరుద్ధరించాలని . లేకపోతే ప్రజాగ్రహం తప్పదనిహెచ్చరించారు. అనంతరం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాసిన వినతి పత్రం ను కార్యాలయంలో అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు ఉప్పుల అంజనీ ప్రసాద్, మల్లికార్జున రాజేందర్, పులి ఆంజనేయులు గౌడ్, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఆకుల నరసయ్య, మడుపు మోహన్, పర్వతం మల్లేశం, గంట శ్రీనివాస్ కళ్యాణి, పడాల అజయ్ గౌడ్, భాస్కర్ నాయక్, వెన్నం రజిత రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, అబ్దుల్ రహమాన్, అమీర్, భగవాన్ దాస్, వాయినాల సత్యనారాయణ, బండి శరణ్య, సత్తినేని శ్రీకాంత్, షబానా మహమ్మద్, వీర దేవేందర్, సిరిపురం లావణ్య నాగ ప్రసాద్, అస్తపురం తిరుమల, జల్లోజు శ్రీనివాస్, బత్తిని చంద్రయ్య గౌడ్, మాదాసు శ్రీనివాస్, వజీర్, వసీం, శిల్ప, వేముల పుష్పలత, వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, శ్రీరాముల రమేష్, నెల్లి నరేష్, సుదర్శన్, వహాబ్, పొన్నం మధు, పెంట శేఖర్, గోపు మల్లారెడ్డి, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, హైమద్, మూల జైపాల్, నాగుల సతీష్, దండు రవీందర్, రామిడి తిరుపతి, సలీమ్ ఉద్దీన్, చింతల కిషన్, శారద, ఎలగందుల మునీందర్, ఈశ్వరి, ఇమామ్, కలిముద్దీన్, కాసెట్టి శ్రీనివాస్, కొట్టే ప్రభాకర్, బొబ్బిలి విక్టర్, గడప శ్రీనివాస్, అందే శంకర్, ఇమ్రాన్, ఊకంటి రవీందర్ రెడ్డి, నూనె గోపాల్ రెడ్డి, జీడి రమేష్, జ్యోతి రెడ్డి, హసీనా, హర్ష మల్లేశం, వేల్పులవెంకటేష్, పోరండ్ల రమేష్, ములకల కవిత, కోడూరు రవీందర్ గౌడ్, కర్రె పావని, మీసా రమాదేవి, కొల గాని అనిల్ తో పాటు బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు జిల్లా కాంగ్రెస్ కార్యకర్త సభ్యులు యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

## – ఎంఈఓ ప్రభాకర్



ధర్మారం, జూన్8(ప్రజా జ్యోతి న్యూస్):పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలంలోని పత్తిపాక ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో సోమవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ విద్యార్థుల చేరికపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. పత్తిపాక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు రీడింగ్ ఛాంపియన్, క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు పనిచేస్తున్నారని, విద్యార్థులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫాంలు వంటి సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ మాట్లాడుతూ పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో ప్రైవేటు పాఠశాలలకు ఏమాత్రం తీసిపోని విధంగా బోధన కొనసాగుతోందని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంఈఓ ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం, సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, అంగన్వాడీ సిబ్బంది, వీవోఏలు, యువశక్తి యూత్ క్లబ్ సభ్యులు గ్రామంలో ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ సమక్షంలో 10 మంది విద్యార్థులు పత్తిపాక ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరడం విశేషం. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూతి మల్లన్న, ఉపాధ్యాయులు గంధ్రాతి శ్రీలత, అరుణశ్రీ, ఉపసర్పంచ్ పూసాల మల్లేశం, సీఆర్పీ ఎదుల్ల ప్రేమ్ సాగర్, అంగన్వాడీ టీచర్లు వినోద, వరలక్ష్మి, గ్రామ కార్యదర్శి తాళ్ల కిరణ్ కుమార్, వార్డు సభ్యులు ఎదుల్ల అంజయ్య, యువశక్తి సభ్యుడు ఇర్ఫాన్, వీవోఏలు శ్యామల, రవికుమార్, రాజయ్య, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను శాలువాలతో సన్మానించిన కొమురయ్య సర్పంచ్



ధర్మారం, జూన్ 8 (ప్రజాజ్యోతి న్యూస్):ధర్మారం మండలంలోని నర్సింగాపూర్ గ్రామంలో పదో తరగతి వార్షిక పరీక్షల్లో 500కు పైగా మార్కులు సాధించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గ్రామ సర్పంచ్ బంగుటకు కొమురయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు శాలువాలు కప్పి అభినందనలు తెలియజేసి స్వీట్లు పంపిణీ చేశారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని మరింత కృషి చేసి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కోడూరి వర్ష (509 మార్కులు), చల్ల కీర్తిప్రియ (559 మార్కులు), తోట హారిక (561 మార్కులు)లను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామానికి మంచి పేరు తీసుకొచ్చిన విద్యార్థులను గ్రామస్థులు ప్రశంసించారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అర్చన, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం పనిని ప్రారంభించిన. సర్పంచ్ పో చాల శైలజ సదానందం



కాల్వ శ్రీరాంపూర్ జూన్ 8 (ప్రజా జ్యోతి) కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. పోచంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనిని. సర్పంచ్ పో చాల శైలజ .సదానందం. సోమవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామిడి రాజిరెడ్డి. కూలీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరీంనగర్ పాల డైరీ మోరపల్లి నూతన అధ్యక్షుడిగా బేతి రామ్మోహన్ రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక...



**జగిత్యాల రూరల్, జూన్8,(ప్రజాజ్యోతి):** కరీంనగర్ పాల డైరీ మోరపల్లి సొసైటీ నూతన అధ్యక్షుడిగా బేతి రామ్మోహన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆయనను సొసైటీ సభ్యులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించి, శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మహిపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మల్లారెడ్డి, వార్డు సభ్యులు తిరుపతిరెడ్డి, నాయకులు నరసింహారెడ్డి, లింగారెడ్డి, కర్ణాకర్ రావు, డైరెక్టర్లు వినోద్, రాకేష్ రెడ్డి, ధర్మారావు, పోచయ్య, రాజిరెడ్డి, శంకర్, సూపర్ వైజర్ అమరేందర్ రెడ్డి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలి:

ప్రజావాణిలో టియూడబ్ల్యూజే ఐజేయు నాయకుల వినతి.



జగిత్యాల ప్రతినిధి, జూన్ 8(ప్రజాజ్యోతి): జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు రాయితీ కల్పించాలని కోరుతూ జిల్లా జర్నలిస్టు యూనియన్ టియూడబ్ల్యూజే ఐజేయు నాయకులు సోమవారం ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్‌కు వినతి పత్రం అందజేశారు.?ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చీటి శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి మాట్లాడుతూ.. సమాజానికి, ప్రభుత్వానికి వారధిగా ఉంటూ తక్కువ వేతనాలతో పనిచేస్తున్న జర్నలిస్టులు, తమ పిల్లలను ప్రైవేట్ విద్యాసంస్థల్లో చేర్పించడానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వీరి విన్నపంపై సానుకూలంగా స్పందించిన అదనపు కలెక్టర్, జర్నలిస్టుల పిల్లలకు రాయితీ ఇచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామును ఆదేశించారు. తమ సమస్యపై వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్‌కు జర్నలిస్టులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల్ చారి, కోశాధికారి సిరిసిల్ల వేణు గోపాల్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణంపై ఏవో మెరుపు దాడి



కథలాపూర్, జూన్ 8(ప్రజాజ్యోతి): ఎరువుల దుకాణంపై ఏవో యోగిత మెరుపు దాడి నిర్వహించారు. మండలంలోని పెగ్గర్లలో మహేష్ ఫర్టిలైజర్స్ దుకాణాన్ని సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా విత్తనాల విక్రయాలకు సంబంధించిన లైసెన్సులు, రికార్డులను పరిశీలించారు. దుకాణంలోని సీడ్ లైసెన్స్ గడువు ముగిసినప్పటికీ పునరుద్ధరణ చేయకుండా, మేట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, కథలాపూర్, రాగోజీపేట ప్రాంతాల నుంచి వరి విత్తనాలను తీసుకువచ్చి నిల్వ చేసినట్లు గుర్తించారు. లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు నిర్వహించరాదని ఇప్పటికే సూచించినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా విత్తనాల స్టాక్‌ను నిల్వ ఉంచడంతో దుకాణంలో ఉన్న మొత్తం స్టాక్‌ను సీజ్ చేశారు. ఈ విషయమై ఉన్నతాధికారులకు నివేదిక పంపినట్లు సదరు నిర్వాహకుడి రైతుల సమక్షంలో9 షోకాజ్ నోటీసులు అందజేసినట్లు వ్యవసాయ అధికారి యోగిత తెలిపారు. వ్యవసాయ శాఖ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం వద్దు

### - అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్

జగిత్యాలప్రతినిధి, జూన్ 8(ప్రజాజ్యోతి): ప్రజావాణిలో ప్రజలు సమర్పించే ఫిర్యాదులను త్వరితగతినపరిష్కరించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులనుఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్‌తో కలిసి ఆయన ప్రజల నుంచి వినతులను స్వీకరించారు.?ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని వివిధ మండలాల నుండి తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఎన్నో ఆశలతో ప్రజావాణికి వస్తారని, వారి వినతులపై అధికారులు సానుకూలంగా స్పందించాలని సూచించారు. స్వీకరించిన ప్రతి అర్జీపై సమగ్ర విచారణ జరిపి,



పెండింగ్‌లో ఉంచకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు.?నేడు జరిగిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 104 ఫిర్యాదులు అందాయని, వీటిని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు పంపి,సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

### - రోడ్డు భద్రత సైబర్ నేరాల నివారణ, మారకద్రవ్యాల నిర్మూలన పై ప్రజలకు అవగాహన

(ప్రజాజ్యోతి కోరుట్ల రూరల్ జూన్ 8) తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం లో భాగంగా కోరుట్ల మండలంలోని మోహన్ రావుపేట గ్రామంలో ప్రభుత్వ శాఖల సమన్వయంతో నిర్వహించిన ఈ గ్రామ సభలో పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో నేరుగా మమేకమై ప్రజల భద్రత ,యువత భవిష్యత్తు, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాలు, మారకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్"రోడ్డు భద్రత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు, కార్లలో ప్రయాణించేవారు సీటు బెల్టులను వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్, వాహనం నడుపుతూ మొబైల్ వినియోగం ప్రమాదాలకు కారణమవుతాయని హెచ్చరించారు. అలాగే యువతను మారక ద్రవ్యాల బారిన పడకుండా కాపాడుకోవడం సమాజం బాధ్యతని పేర్కొన్నారు. గంజాయిలాంటి మత్తు పదార్థాల దుష్ప్రభావాల గురించి తెలియజేశారు. గ్రామాల్లో వీటి వినియోగం విక్రయాలను గురించి పోలీసులకు తెలియజేయగలన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాల



నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్యాంకు ఖాతా నెంబర్లు , ఓటీపీలు, ఏటీఎం పిన్ నెంబర్లు,వ్యక్తిగత సమాచారాన్ని అపరిచితులతో పంచుకోవద్దనీ, సైబర్ నేరాలకు గురైన వెంటనే 1930 హెల్ప్ లైన్ కు ఫిర్యాదు చేయాలని తెలిపారు. మహిళలు , చిన్నారుల భద్రత, బాల్య వివాహాల నిర్మూలన, ప్రజా ఆస్తుల పరిరక్షణ ,గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల పాత్ర వంటి అంశాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో గ్రామస్తులు వారి గ్రామంలో గల వరి కొయ్యలు కాల్చకూడదని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్రికల్చర్ ఆఫీసర్ భాస్కర్ రెడ్డి, కోరుట్ల ఇంచార్జ్ సిఐ బి. సురేష్ బాబు, కోరుట్ల మండల తాసిల్దార్ కృష్ణ చైతన్య, మండల పంచాయతీ రాజ్ ఆఫీసర్ రాజశేఖర్, ఎస్సైలు చిరంజీవి, రామచంద్రం, శ్రీధర్ రెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ నాగమణి మోహన్ రావుపేట గ్రామ సర్పంచ్ సరికెళ్ల లతిక, ఉప సర్పంచ్ వెంకటేష్, గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మోరపెల్లి నూతన పంచాయతీ కార్యదర్శిగా హుమేర బాధ్యతలు: గ్రామ పాలకవర్గం ఘన స్వాగతం

జగిత్యాల రూరల్, జూన్ 8(ప్రజాజ్యోతి): జగిత్యాల రూరల్ మండలం మోరపెల్లి గ్రామ పంచాయతీ నూతన కార్యదర్శిగా హుమేర నియమితులయ్యారు. ఈ సందర్భంగా సోమవారం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక గ్రామసభలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ప్రజాప్రతినిధులు ఆమెను సాదరంగా ఆహ్వానించారు.నూతన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన హుమేరకు గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు మరియు గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించి, పూలమాలలు వేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో కార్యదర్శి సమన్వయంతో ముందుకు వెళ్దామని గ్రామస్తులు ఆకాంక్షించారు.ఈ సందర్భంగా హుమేర మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి, ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ అందేలా తన వంతు కృషి చేస్తానని, గ్రామస్తులందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ



పాలకవర్గ సభ్యులు, కార్యాలయ సిబ్బంది మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు

# మండలంలో సీడ్ టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

**బుగ్గారం, జూన్ 8( ప్రజాజ్యోతి ):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుగ్గారం మండలంలోని విత్తన డీలర్ల దుకాణాల్లో సోమవారం మండల సీడ్ టాస్క్‌ఫోర్స్ కమిటీ ఆకస్మిక తనిఖీలు నిర్వహించింది. ఈ సందర్భంగా పత్తి విత్తనాల నిల్వలు, బిల్లుల పుస్తకాలు, స్టాక్ రిజిస్టర్లు పరిశీలించారు. అనుమతి లేని బిటీ 3,ఎచ్ టీ పత్తి విత్తనాల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించిన అధికారులు, ఇటువంటి విత్తనాల అమ్మకాలు జరిపిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే మండలంలోని ఏ గ్రామంలోనైనా లైసెన్స్ లేకుండా విత్తనాల విక్రయాలు నిర్వహించినట్లయితే సంబంధిత వ్యక్తులపై 420 కేసులు నమోదు చేస్తామని పోలీసులు స్పష్టం చేశారు. నకిలీ పత్తి విత్తనాల విక్రయాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు మాత్రమే అందుబాటులో ఉంచాలని, ప్రతి విక్రయానికి తప్పనిసరిగా రశీదులు జారీ చేయాలని విత్తన డీలర్లకు సూచించారు. తనిఖీల్లో



స్థానిక సబ్‌ఇన్‌స్పెక్టర్ సతీష్, మండల వ్యవసాయ అధికారి అక్షిత పాల్గొన్నారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# తుంగూర్ కేజీబీవీలో గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీ

**బిర్‌పూర్, జూన్ 08 (ప్రజా జ్యోతి):** జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తుంగూరు గ్రామంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం లో ఖాళీగా ఉన్న గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేక అధికారి ఎమ్. రజిత ఒక ప్రకటనలో తెలిపారు. విద్యాలయంలో ప్రస్తుతం ఇంగ్లీష్-1, ఫిజికల్ సైన్స్-1, సోషల్ స్టడీస్-1 పోస్టులు ఖాళీగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా పీజీ ఉత్తీర్ణతతో పాటు, బి.ఎడ్ మరియు టెట్ అర్హత కలిగి ఉండటం తప్పనిసరి అని స్పష్టం చేశారు. బోధనా అనుభవం ఉన్న వారికి ఎంపికలో ప్రాధాన్యత ఉంటుందని, ఈ పోస్టులు పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయబడుతున్నాయని తెలిపారు. కేవలం మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవపత్రాల జిరాక్స్ ప్రతులతో జూన్ 12వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోపు బీర్‌పూర్ (తుంగూరు) కేజీబీవీ పాఠశాలలో నేరుగా తమ దరఖా స్తులను సమర్పించాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ తేదీలు మరియు ఇతర వివరాల కోసం 80082 99004 నంబర్‌లో సంప్రదించాలని కేజీబీవీ పాఠశాల ప్రత్యేక అధికారి రజిత పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

# వడ్ల కొనుగోళ్లకు రెండు నెలల తిప్పలు..

### గడ్డి కాలిస్తే నిమిషాల్లో జరిమానాలా?: మ్యాడ శ్రీనివాస్ మండిపాటు

**బిర్‌పూర్, జూన్ 08 (ప్రజా జ్యోతి):** బీర్‌పూర్ మండల యువనేత, రైతు బిడ్డ మ్యాడ శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహంఅవగాహన కల్పించకుండా, ప్రత్యామ్నాయం చూపకుండా పెనాల్టీలు వేస్తే ఊరుకోం! బీర్‌పూర్: రైతులు పండించిన వడ్లు అమ్ముడుపోక ఐకేపీ కొనుగోలు కేంద్రాల వద్ద రెండు నెలలుగా తిండి తిప్పలు లేక పడిగాపులు కాస్తుంటే పట్టించుకోని అధికారులు, జరిమానాలు వసూలు చేయడానికి మాత్రం జబర్దస్తీ చేయడం ఏ రకమైన న్యాయమంటూ బీర్‌పూర్ మండల యువనేత, రైతు బిడ్డ మ్యాడ శ్రీనివాస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పొలాల్లో గడ్డి కొయ్యలు కాల్చారనే సాకుతో రైతులకు పెనాల్టీలు విధించడంపై ఆయన అధికారుల తీరును తీవ్రస్థాయిలో కడిగిపారేశారు. వ్యవస్థగా గ్రామ పంచాయతీలకు కొన్ని కనీస బాధ్యతలు ఉంటాయన్న విషయాన్ని అధికారులు మరవరాదని ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. శిక్షలు వేయడానికి ముందే ప్రతి గ్రామంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించి, వ్యవసాయ శాఖ బృందంతో రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. గడ్డిని తగలబెట్టకుండా భూమిలోనే కుళ్ళింపజేసేందుకు అవసరమైన యంత్రాలను లేదా ప్రత్యామ్నాయ మార్గాలను పంచాయతీ ద్వారా రైతులకు ఉచితంగా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. రైతులకు కనీస



అవగాహన కల్పించకుండా, ప్రత్యామ్నాయ దారులు చూపకుండా, నేరుగా వచ్చి జరిమానాలు బాదుతామంటే సహించేది లేదని స్పష్టం చేశారు. అధికారులు ముందుగా పెండింగ్‌లో ఉన్న వడ్ల కొనుగోళ్లను పూర్తి చేసి రైతును ఆదుకోవాలని, ఆ తర్వాతే జరిమానాల ముచ్చట మాట్లాడాలని మ్యాడ శ్రీనివాస్ గట్టిగా డిమాండ్ చేశారు.

# జగిత్యాల జిల్లాలో విషాదం.. అదృశ్యమైన బీటెక్ విద్యార్థి ఆత్మహత్య





**కోరుట్లరూరల్, జూన్8(ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లో బీటెక్ చదువుతున్న జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం అయిలాపూర్ గ్రామానికి చెందిన అంకం రాహుల్ ఆత్మహత్యకు పాల్పడటం ఆ గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. కొద్దిరోజుల క్రితం రాహుల్ అదృశ్యం కావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లా సింగరాయకొండ సమీపంలోని ఒక బావిలో రాహుల్ మృతదేహం లభ్యమైనట్లు సమాచారం అందింది. యువకుడి మరణవార్త తెలియడంతో అయిలాపూర్ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తన కుమారుడు అదృశ్యమయ్యాడని ఆవేదనలో ఉన్న తల్లిదండ్రులు, మరణవార్తతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు మృతికి గల కారణాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నారు

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### – శేఖల్లలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



**బుగ్గారం, జూన్ 8( ప్రజాజ్యోతి ):** మండలంలోని గోపులపూర్, సిరికొండ, శేఖల్ల, యశ్వంత్‌రావుపేట, గంగాపూర్ గ్రామాల్లో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను సోమవారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సహకారంతో మంజూరైన ఆర్థిక సాయాన్ని సంబంధిత గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా శేఖల్ల గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న బుగ్గారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యే క ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో గోపులపూర్ సర్పంచ్ బీర్నూర్ తిరుపతి, సిరికొండ సర్పంచ్ పంచిత ధర్మరాజు, శేఖల్ల సర్పంచ్ పర్సా రమేష్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు కండ్లె మదన్, మరిపెల్లి రవీందర్ రెడ్డి, గైని శ్రీనివాస్, తుమ్మల రాజేష్, సిరికొండ ఉపసర్పంచ్ గజ్జెల విజయ్, కుంట మహేష్, శేఖల్ల ఉపసర్పంచ్ భీమన్న, గాలిపెల్లి వెంకన్న, నంది తిరుపతి, సుధీర్ సింగ్, రాజగౌడ్, సమిత్, బండారి మహేష్, గంగాపూర్ ఉపసర్పంచ్ గుర్రం తిరుపతి, రెంటం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడేళ్ల అద్భుత సేవలు.. కార్యదర్శి ఆదిత్య రాజ్‌కు భావోద్వేగ వీడ్కోలు!



బీర్‌పూర్, జూన్ 08 (ప్రజా జ్యోతి): జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సుదీర్ఘ కాలం సేవలందించి, బదిలీపై వెళ్తున్న ఆదిత్య రాజ్‌ను గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు. గత ఏడేళ్లుగా కులమతాలకు అతీతంగా, ముఖ్యంగా పేద ప్రజల పట్ల ఎంతో ఆదరణతో మెలిగి, గ్రామాభివృద్ధికి ఆయన చేసిన విశేష సేవలను ఈ సందర్భంగా గ్రామస్థులు ఎంతో కృతజ్ఞతతో గుర్తు చేసుకున్నారు. ఎల్లప్పుడూ వినయంతో, మర్యాదతో సేవలు అందించిన ఆదిత్య రాజ్ బదిలీపై వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక గ్రామ ప్రజలు కన్నీటి పర్యంతమయ్యారు. ఒక ప్రభుత్వ అధికారి బదిలీ అవుతుంటే గ్రామమంతా తరలివచ్చి భావోద్వేగానికి గురికావడం ఆయనపై ఉన్న ప్రజాభిమానానికి అద్దం పడుతోంది. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ, ఈ వీడ్కోలు కార్యక్రమంలో మహిళలు, యువకులు మరియు వివిధ శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ కేజీబీవీలో గెస్ట్ లెక్చరర్ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

బీర్‌పూర్, జూన్ 08 (ప్రజా జ్యోతి): సారంగాపూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)లో 2026-27 విద్యాసంవత్సరానికి గాను ఇంటర్ నర్సింగ్ సబ్జెక్టు బోధించుటకు "గెస్ట్ లెక్చరర్" నియామకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ ఎస్. వీణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోస్టుకు బిఎస్సి నర్సింగ్ ఉత్తీర్ణులై, బోధనా అనుభవం ఉన్న మహిళా అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అర్హత మరియు ఆసక్తి గల అభ్యర్థులు జూన్ 12వ తేదీ సాయంత్రం 4:30 గంటల లోపు తమ దరఖాస్తులను సారంగాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో నేరుగా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాల కోసం పాఠశాల కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

# అధికారుల చర్యలు శూన్యం

### నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న ఉన్నతాధికారులు!

బీర్‌పూర్, జూన్ 08 (ప్రజా జ్యోతి): 'ప్రజాజ్యోతి' దినపత్రికలో ప్రచురితమైన "బీర్‌పూర్ గ్రామసభలో బాగోతం" వార్త స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించినప్పటికీ, బాధ్యులపై చర్యలు తీసుకోవడంలో ఉన్నతాధికారులు శూన్య హస్తాన్ని ప్రదర్శిస్తున్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసి, సభ జరుగుతుండగా మొబైల్ ఫోన్ గేమ్‌ల్లో మునిగిపోయిన ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ వాసింపై ఇప్పటివరకు ఎలాంటి శాఖాపరమైన చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**కదలని యంత్రాంగం.. మారని వైఖరిసాక్ష్యాలున్నా మౌనం:**

అధికారి ఫోన్ గేమ్స్ ఆడుతున్న దృశ్యాలు కెమెరాకు చిక్కి స్పష్టమైన సాక్ష్యాలు ఉన్నప్పటికీ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది. ప్రజల ఆగ్రహం: గ్రామ అభివృద్ధి, సాగునీటి ఇబ్బందులపై చర్చించే వేదికను సదరు అధికారి అవహేళన చేసినా ఉన్నతాధికారులు స్పందించకపోవడంపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.


ప్రజాజ్యోతి
బీర్‌పూర్ గ్రామసభలో
బాగోతం



**జవాబుదారీతనం ఎక్కడ?:**

బాధ్యతాయుతమైన పదవిలో ఉండి ప్రభుత్వ జీతాలు తీసుకుంటూ, అధికారిక సమావేశంలో ఇంతటి నిర్లక్ష్యం వహించిన అధికారిని కాపాడుతున్నది ఎవరనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. సమస్యలపై చర్చ జరుగుతుంటే నోట్ చేసుకోవాల్సిన అధికారి ఫోన్ స్క్రీన్‌పై చేతులు ఆడిస్తూ కూర్చోవడంపై జిల్లా స్థాయి అధికారులు తక్షణమే స్పందించి సదరు ఏఈపై కఠిన చర్యలు తీసుకోవాలని బీర్‌పూర్ మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# బుగ్గారంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహణ

**- వర్షాకాల సన్నద్ధత, గ్రామాభివృద్ధిపై కీలక తీర్మానాలు**

బుగ్గారం, జూన్ 8( ప్రజాజ్యోతి ): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బుగ్గారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం ప్రత్యేక గ్రామసభను సర్పంచ్ నక్క రాజవ్వ అధ్యక్షతన నిర్వహించారు. గ్రామాభివృద్ధి, వర్షాకాల ముందస్తు చర్యలు, ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణ అంశాలపై విస్తృతంగా చర్చించి పలు కీలక తీర్మానాలు చేశారు. గ్రామసభలో వర్షాకాలంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, రైతులకు పంటల సాగుపై అవగాహన, ఘన వ్యర్థాల నిర్వహణ రూల్స్--2026 అమలు, జల సంరక్షణ, మొక్కల పెంపకం, సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, విపత్తు నిర్వహణ అంశాలపై అధికారుల ద్వారా అవగాహన కల్పించారు. అలాగే ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్), తాగునీటి సరఫరా మెరుగుదలపై చర్చించారు. వ్యవసాయ క్షేత్రాల్లో పంట అవశేషాలను కాల్చివేయకుండా రైతులు చర్యలు తీసుకోవాలని గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు. గ్రామంలో కొనసాగుతున్న మహిళా సంఘాల భవనాలు, మండల సమాఖ్య



భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులను సకాలంలో పూర్తిచేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో, తహసీల్దార్, ఎస్సై, ఎంపీవో, పంచాయతీరాజ్ ఏఈఈ, వ్యవసాయ అధికారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ, వైద్యాధికారి, ఎంఈవో, పంచాయతీ కార్యదర్శి, జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయుడు, ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయుడు, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఏఎన్ఎం, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిర్మూలనకు గ్రామస్థులు ముందుకు రావాలి



### - సర్పంచ్ నల్లాల స్వామి

రాయికల్, జూన్ 08 (ప్రజా జ్యోతి) అలూరు గ్రామంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిర్మూలన మరియు గ్రామీణ ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లాల స్వామి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ ఎకో ఫ్రెండ్లీ ఉత్పత్తులను వినియోగించాలని సూచించారు. గ్రామంలో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని పూర్తిగా నిలిపివేసి, ప్రకృతి ప్రసాదమైన మోదుగ ఆకులతో తయారు చేసే విస్తారాకులను ఉపయోగించాలని పిలుపునిచ్చారు. పంచాయతీ కార్యదర్శి రమ్య మాట్లాడుతూ ప్రస్తుతం మోదుగ ఆకులు చిగురించే కాలం కావడంతో గ్రామస్తులు లేత ఆకులను సేకరించి విస్తారాకులు తయారు చేసుకోవాలని సూచించారు. అవసరానికి మించి తయారు చేసిన ఆకుల ప్లేట్లను మార్కెటింగ్ చేసే బాధ్యతను పంచాయతీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. విస్తారాకుల తయారీ ద్వారా ఉపాధి పొందడంతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చన్నారు. బీడీలు, పొగాకు చుట్టడం వంటి ఆరోగ్యానికి హానికరమైన పనులకు బదులుగా ఆకుల ప్లేట్ల తయారీ వంటి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పనుల పర్యవేక్షణ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పనులు త్వరగా పూర్తి చేసిన కార్మికులు అడవిలో లభించే ఆకులతో ప్లేట్లు కుట్టడం ద్వారా అదనపు ఆదాయం పొందవచ్చన్నారు. అలాగే రైతులు పంట పొలాల్లోని వ్యవసాయ వ్యర్థాలను కాల్చడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగుతుందని, వాటిని పొలాల్లోనే కలియదున్ని భూసారాన్ని పెంచాలని మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చల్ల మహేష్, వార్డు సభ్యులు ఆకుల నర్సారెడ్డి, జీవరత్నం, జ్యోతి, స్వాతి, ఫీల్డ్ అసిస్టెంట్ గాజంగి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా భారతీయ కిసాన్ సంఘ్..

### - బికెఎస్ రాష్ట్ర పరిశీలకులు నానా అక్రే.

ంమేడిపల్లి జూన్ 8 ప్రజా జ్యోతి భారతీయ కిసాన్ సాంగ్ జగిత్యాల జిల్లా కార్యవర్గ సమావేశం మేడిపల్లి మండల కేంద్రంలోనీ పిఎన్నార్ గార్డెన్ లో నిర్వహించారు జిల్లాలోని 20 మండలాల నుంచి బి కే ఎస్ మండల బాధ్యులు,జిల్లా కార్యవర్గ సభ్యులు హాజరయ్యారు, ఈ సందర్భంగాభారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర పరిశీలకులు నానా అక్రే, హాజరై మాట్లాడారు. రైతాంగం ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, అలాగే మార్కెటింగ్ సమస్యలపై మాట్లాడుతూ రైతులకు మద్దతు ధర,పరిహారం కోసం బికేఎస్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు, రైతులు పండించే పంటలను మార్కెటింగ్ చేసే విధంగా తగు సూచనలు సలహాలు చేశారు , భారతీయ కిసాన్ సంఘ్ జాతీయ స్థాయిలో రైతుల



పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో స్టేట్ సెక్రటరీ అంభేరి ఆనంద్ రావు,ప్రాంత సంఘటన కార్యదర్శి మాది రెడ్డి రాజారెడ్డి,రాష్ట్ర సెక్రటరీ విజయ్ భాస్కర్,జోనల్ అధ్యక్షులు రావుల లింగారెడ్డి జిల్లా అధ్యక్షులు కసారం భూమరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప రాజేందర్, జిల్లా ఉపాధ్యక్షులు నోముల నరసింహా రెడ్డి,విద్యుత్ ప్రముఖ్ మిట్టపల్లి తిరుపతి రెడ్డి,ముద్దం గంగారెడ్డి,క్యాతం శంకర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# 9వ వార్డు సభలో పరిశుభ్రతకు ప్రాధాన్యం

### – వర్షాకాల వ్యాధుల నివారణకు ప్రజల సహకారం అవసరం



రాయికల్, జూన్ 08 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాయికల్ మున్సిపాలిటీ పరిధిలోని 09వ వార్డులో ప్రత్యేక వార్డు సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, 09వ వార్డు కౌన్సిలర్ బత్తిని మహేశ్వరి--నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారువర్షాకాలం ప్రారంభమవుతున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మురికి కాలువల్లో ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ఇతర వ్యర్థాలను వేయకుండా చెత్త సేకరణ వాహనాలకు అందించాలని కోరారు. కాలువల్లో చెత్త పేరుకుపోవడం వల్ల నీరు నిల్వ ఉండి దోమల వ్యాప్తికి కారణమై డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని వివరించారు.ప్రతి కుటుంబం తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు పరిసరాల పరిశుభ్రత పట్ల కూడా బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన వార్డు నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఎదుర్కొంటున్న తక్కువ వోల్టేజ్ విద్యుత్ సమస్యను విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ నవీన్ దృష్టికి తీసుకెళ్లగా, సమస్య పరిష్కారానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. దీనికి వార్డు ప్రజలు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. భూగర్భ జలాల సంరక్షణతో పాటు నీటి సమస్యను తగ్గించేందుకు కొత్తగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్లలో తప్పనిసరిగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ వెంకటి, విద్యుత్ శాఖ ఏఈ నవీన్, వార్డు ఆఫీసర్ సుష్మ, ఆర్పీ శ్యామల, అంగన్వాడీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, మహిళా సంఘాల నాయకులు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభ నిర్వహణ

మేడిపల్లి జూన్ 8 ప్రజా జ్యోతి మేడిపల్లి మండలం కాచారం గ్రామంలో ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గ్రామ సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల సమర్ధవంతమైన అమలే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది.గ్రామసభలో తాగునీటి సరఫరా, రహదారులు, పారిశుధ్యం, విద్య, వైద్యం, వ్యవసాయం తదితర మౌలిక సదుపాయాలకు సంబంధించిన అంశాలపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలు స్వీకరించారు. గ్రామ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా సర్పంచ్ చిట్యాల హైమావతి సురేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, ప్రజల అవసరాలు మరియు సూచనల ఆధారంగానే అభివృద్ధి ప్రణాళికలు రూపొందించబడతాయని తెలిపారు. అలాగే ప్రభుత్వం



అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హులైన లబ్ధిదారునికి చేరేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ అంజుమ, ఆర్ఐ మంగే నాయక్, జేఎల్ఎం రాజేందర్, గ్రామ కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ రాజేందర్, వార్డ్ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి:

అదనపు కలెక్టర్ రాజ గౌడ్

జగిత్యాల కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజావాణి కార్యక్రమం

అధికారులకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఆదేశం

ప్రజావాణిలో వచ్చిన మొత్తం అర్జీల సంఖ్య: 104



జగిత్యాల టౌన్, జూన్ 08 (ప్రజా జ్యోతి): ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే అర్జీల పై అధికారులు సమగ్ర విచారణ జరిపి, ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించాలని జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లా రెవెన్యూ అధికారి ప్రసాద్‌తో కలిసి ప్రజల నుండి నేరుగా ఫిర్యాదులు, వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్ మాట్లాడుతూ:జిల్లాలోని పలు మండలాల నుండి, జిల్లా కేంద్రం నుండి ప్రజలు తమ వివిధ సమస్యల పరిష్కారం కోసం ఎంతో నమ్మకంతో ప్రజావాణికి వస్తారని తెలిపారు. అధికారులు తమ శాఖల వారీగా అందిన ఫిర్యాదులపై సానుకూలంగా స్పందించాలని సూచించారు. క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, వేటినీ పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని స్పష్టం చేశారు.ఈరోజు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై మొత్తం 104 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు. వీటిని వెంటనే సంబంధిత శాఖల అధికారులకు బదిలీ చేసి, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, కలెక్టరేట్ సిబ్బంది మరియు వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలలో పోషకాహార పంపిణీ



రాయికల్, జూన్ 08 (ప్రజా జ్యోతి) రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలలో సోమవారం రోజున ప్రభుత్వ ఆదేశాల మేరకు వేసవి సెలవుల 15 జూన్ వరకు పొడిగించిన సందర్భంగా గర్భిణీ స్త్రీలకు బాలింతలకు ఆరు నెలల నుంచి మూడు సంవత్సరాల పిల్లలకు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు బరువులు ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కలిగించి వారికి సరుకులు బియ్యము పప్పు, నూనె, గుడ్లు, పాలు, బాలామృతము, బాలామృతం ప్లస్సు, మురుకులు ఇంటికి ఇవ్వడము జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ అనూహ్య, అంగన్వాడి టీచర్లు ఈ సంధ్యారాణి, నాగరత్న, రాధా, గర్భవతులు, బాలింతలు తల్లులు, పిల్లలు పాల్గొన్నారు